## 1

# ధర్మశాస్త్రపు గ్రంథాలు

*ప్రారంభమునకు: వాక్యభాగం వివరణకు చెందియున్నదా? లేక ధర్మశాస్త్రమునకు చెందియున్నదా? అని నిర్ణయించండి. పాఠం చివరిలో ఇయ్యబడిన చర్చ వివరణ భాగాన్ని వ్యాఖ్యానించుటకు సహాయపడుతుండగా, ఈ పాఠం ప్రాథమికంగా పంచకాండాలలోని ధర్మశాస్త్ర వివరణను వ్యాఖ్యానించేందుకు అవసరమైన పునాదిని కలిగించుటకు ఇయ్యబడింది.*

## పరిచయం

పాత నిబంధనలోని మొదటి ఐదు పుస్తకాలను ధర్మశాస్త్రం లేదా హెబ్రీ బైబిలులో తోరా అని పిలుస్తారు. అలాగే వాటిని "పంచకాండాలు" అని కూడా అంటారు. అంటే "ఐదు పుస్తకముల సమాహారం" అని అర్థం. అంతేగాకుండా, ఈ పుస్తకములను "మోషే గ్రంథాలు" అని కూడ అంటారు. ఎందుకంటే, ఈ గ్రంథాలు మోషే చేత వ్రాయబడినవిగా చెప్తుంటారు. ధర్మశాస్త్రపు ఈ ఐదు గ్రంథాలలో ఏమని ఉంది?

*ఆదికాండములో* ప్రాథమిక చరిత్ర ఉంది అనగా, సృష్టి, మానవుని పతనం మరియు జలప్రళయం, హెబ్రీ ప్రజల ప్రారంభం అబ్రాహాము పిలుపునుండి యోసేపువరకు గల చరిత్ర మరియు యాకోబు వంశం ఐగుప్తుకు వెళ్ళడం వంటి చరిత్ర అంతయూ ఉంది. ఆదికాండం అంటే "ప్రారంభం" అని అర్థం. ఈ గ్రంథంలో అనేక విషయాల "ప్రారంభములు" కనబడుతున్నాయి.

*నిర్గమకాండములో* ఐగుప్తులో హెబ్రీ ప్రజల చరిత్ర, అక్కడనుండి వారి విడుదల (నిర్గమము), వారు సీనాయి పర్వతము దగ్గరకు రావడం, అక్కడ ధర్మశాస్త్రాన్ని పొందడం మరియు ప్రత్యక్ష గుడారమును నిర్మించడం వంటి విషయాలు ఉన్నాయి.

*లేవీయకాండములో* సీనాయి పర్వతం వద్ద అనేక ధర్మశాస్త్రపు నిబంధనలు ఇయ్యబడ్డాయి. యాజక గోత్రమైన లేవీ గోత్రం పేరు మీద లేవీయకాండమనే పేరు వచ్చింది. ఆరాధన సంబంధ నియములు యాజకులకు సంబంధించిన సూచనలు ఇందులో ఇయ్యబడ్డాయి.

*సంఖ్యాకాండములో,* సీనాయి పర్వతంనుండి వాగ్దాన దేశమునకు కావించడం ప్రయాణం మరియు ఇశ్రాయేలీయులు అందులో ప్రవేశించలేకపోవడం. అరణ్యములో వారు సంచరించడం మరియు వారు కనాను సరిహద్దులకు చేరుకోవడం వంటి విశేషాలు కనబడ్డాయి. గ్రంథంలోని రెండు మార్లు నమోదు చేసిన జన సంఖ్యనుబట్టి గ్రంథానికి ఆ పేరు వచ్చింది.

*ద్వితీయోపదేశకాండములో,* ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములో ప్రవేశించు సమయంలో వారికి రెండవసారి ఇయ్యబడిన ధర్మశాస్త్రమును గురించిన వివరణ ఇది. ఇందులో మోషే యొక్క బోధన ఉంది. ఇశ్రాయేలీయులు దేవుని ధర్మశాస్త్రమునకు విధేయులైయుండాలన్న హెచ్చరిక ఇందులో ఉంది.

## ధర్మశాస్త్రమునకు గల కొన్ని లక్షణాలు

ఈ ఐదు గ్రంథాల్లో ధర్మశాస్త్రమే గాకుండా పద్యభాగం మరియు ఇతర వివరణలున్నాయి. అయితే, ఇందులోని ధర్మశాస్త్ర సంబంధ విషయాలే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి, మనం ధర్మశాస్త్రమును వ్యాఖ్యానించుటయందే ఎక్కువగా దృష్టించెదము. ఇప్పుడు, ధర్మశాస్త్రం యొక్క పది లక్షణాలను మనం చూద్దాం:

1. ధర్మశాస్త్ర సంబంధ "విధులు" పాత నిబంధనకు సంబంధించినవి. దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ధర్మశాస్త్ర విధులను, కట్టడులను సూచిస్తున్నాయి. ఇశ్రాయేలీయులు ఐగుప్తు బానిసత్వం నుండి విమోచింపబడిన తరువాత సీనాయి పర్వతం వద్ద దేవుడు వీటిని ఇచ్చాడు.

2. సీనాయి పర్వతం వద్ద ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధన మీద ధర్మశాస్త్రం ఆధారపడి యుంది (నిర్గమకాండము 19). నిబంధన అంటే, ఇశ్రాయేలు ప్రజలు దేవునికి విధేయులైతే, ఆయన వారిని ఆశీర్వదిస్తానన్న ఒప్పందం. దేవుడు తమకు ఆజ్ఞాపించిన ప్రతి నిబంధనకు తాము లోబడి యుందురని వారు ఒప్పుకున్నారు. ఆ నిబంధన పాత నిబంధన కాలమంతటిలోనూ అమలులో ఉండి పాత నిబంధన చరిత్రను అర్థంచేసుకునేందుకు సహాయపడుతుంది. ఆ నిబంధన సవరించబడింది గాని మార్చబడలేదు.

3. ధర్మశాస్త్రమును సంపూర్తి చేసేందుకు ఇయ్యబడిన సూచనలు పాత నిబంధనలోని నాలుగు గ్రంథములలో ఇయ్యబడ్డాయి. అవి: నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశకాండము. (ధర్మశాస్త్రము గాకుండా ఇతర వివరాలు కూడ ఆ నాలుగు పుస్తకములలో ఇయ్యబడ్డాయి.)

4. విభిన్న రకముల నియమములు ఉన్నాయి. నాలుగు పుస్తకములలోని నియమములను సాధారణంగా రెండు భాగాలుగా విభజించవచ్చు. "నిర్బంధ నియమం," మరియు "సాధారణ నియమం."[1] నిర్బంధ నియమమునకు ఉదాహరణగా పది ఆజ్ఞలను చెప్పవచ్చు. "వ్యభిచరింపకూడదు" వంటిది. సాధారణ నియమాలు, "సందర్భ నియమాలు" అను ఒక నిర్దిష్ట స్థితిని వివరిస్తాయి. అందులో "ఒకవేళ అయితే" "అప్పుడు మాత్రమే" అను పదాలుంటా యిందులో! అలాగే దానితోపాటు దాని ఫలితం కూడా ఇయ్యబడుతుంది. నిర్గమకాండము 21:28, 29 యిలా చెప్తుంది,

> "ఎద్దు పురుషునినైనను, స్త్రీనైనను చావపొడిచినయెడల, నిశ్చయముగా రాళ్లతో ఆ యెద్దును చావకొట్టవలెను. దాని మాంసమును తినకూడదు, అయితే ఆ యెద్దు యజమానుడు నిర్దోషియగును. ఆ ఎద్దు అంతకు ముందు పొడుచునది అని దాని యజమానునికి తెలుపబడినను, వాడు దాని భద్రము చేయకుండుటవలన అది పురుషునినైనను, స్త్రీనైనను చంపినయెడల ఆ యెద్దును రాళ్లతో చావగొట్టవలెను; దాని యజమానుడు మరణ శిక్షనొందవలెను."

ఈ పుస్తకంలో న్యాయసంబంధ దృష్టాంతములు ప్రసంగములు ఉన్నాయి. అనేక సందర్భాలలో ఒకరు తప్పు చేసినప్పుడు, దేవుడు వారిని వెంటనే శిక్షించాడు లేదా తరువాత కాలంలో వారిని శిక్షించే విధమును తెలియపర్చాడు (చూడండి లేవీయకాండము 10; సంఖ్యాకాండము 15:32-36). ఈ దృష్టాంతములన్నీ తరువాత కాలంలో ధర్మశాస్త్ర ఆవరణ పై ఎంతో ప్రభావాన్ని చూపాయి. ఇతర విషయాలు కూడ ఇశ్రాయేలునకు ఏది మంచిదో ఏది

చెడో నిర్ధారించేదిగా ఉన్నాయి.

5. పాత నిబంధనలోని మిగిలిన పుస్తకాలు ధర్మశాస్త్రములోనుండి ఏదీ తీసివేసేదిగా లేక చేర్చేదిగా లేవు. మిగిలిన ప్రవక్తలు దీనికి అదనంగా ఏ న్యాయ విధిని చేర్చలేదుగాని, ఉన్నదానిని వివరించి, నొక్కి చెప్పారు.

6. ఇశ్రాయేలీయులకు ఇయ్యబడిన ధర్మశాస్త్రం వారికి మేలు కలిగించేదే – అందునుబట్టి ఇశ్రాయేలు కృతజ్ఞతగా యుండినది. క్రొత్త నిబంధన కూడ దీనికి వ్యతిరేకముగా లేదు, క్రొత్త నిబంధన, పాత నిబంధన కంటే శ్రేష్ఠమైనది అని అన్నప్పుడు పాతది మంచిదనే అర్థము.

7. మోషే ధర్మశాస్త్రమే మొదటి న్యాయవిధి కాదు. అప్పటికే హమ్మూరాబీ (1600 క్రీ.పూ.) అమలులో యుండేది. మోషే ధర్మశాస్త్రంలోని విధులకు మరియు ఇతర విధులకు మనం పోల్చి చూడవచ్చు.

8. Gordon D. Fee మరియు Douglas Stuart చెప్పిన ప్రకారం, ధర్మశాస్త్రం, “రూపావళి”[2] అన్ని పరిస్థితులను ప్రస్తావించనప్పటికి, అది రాబోవు కాలమునకు “మాదిరిగా” సేవలందించింది. ఉదాహరణకు, “క్రొత్త ఇల్లు కట్టించునప్పుడు, దానిమీదనుండి, ఎవడైనను పడుటవలన నీ యింటిమీదికి హత్యా దోషమురాకుండుటకై నీ యింటి పైకప్పునకు చుట్టు పిట్టగోడ కట్టింపవలెను” (ద్వితీయోపదేశకాండము 22:8) అని ధర్మశాస్త్రం చెప్తుంది. “పిట్టగోడ” అంటే పైన చిన్న గోడ. ఆ యింటిపైన వారు వివిధ పనులను చేస్తుండేవారు. ఈ విధి యొక్క ఉద్దేశమేమంటే ప్రజలను క్షేమకరంగా నుంచడం. ఈ పిట్టగోడ వారు పడి పోకుండా కాపాడుతుంది. అయితే యూదులు శ్లాబువేయని యింటిలోనున్నప్పుడు మరి వారి పరిస్థితి ఏమిటి? ఈ విధం నిరర్థకమైయుందా? ఈ విధి వెనుకనున్న భావం ఈనాటికీ అన్వయింపబడుతుంది. వారు ప్రజలు క్షేమంగా ఉండు విధంగా తమ ఇంటిని నిర్మించుకోవాలి. ఈ పిట్టగోడ అనేది ఒక “దృష్టాంతము” ఇశ్రాయేలీయులు జాగ్రత్తగా నుండుటకు, అలాగే వారి ఇంటిలోని వారు క్షేమకరంగా నుండునట్లు ఈ విధి ఇయ్యబడింది.

9. ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రమును అనుసరించుట కంటే ఎక్కువమార్లు దాన్ని అతిక్రమించారు. కాబట్టి పాత నిబంధన కాలంలో వారు అనుసరించే ఆచారాలు (క్రొత్త నిబంధన కాలంలో చాలా తక్కువగా) దేవుడు వారు లోబడుటకు ఇచ్చిన విధులను ప్రతిబింబిస్తున్నాయి. యూదులు తరచూ ధర్మశాస్త్రమునకు అవిధేయులైనవారు కాబట్టి, యేసును తిరస్కరిస్తూ రబ్బీలు ధర్మశాస్త్రాన్ని వ్యాఖ్యానించడమును బట్టి, రబ్బీలు వ్యాఖ్యానాలను (ట్యాల్మండ్‌లో ఉన్నట్టు) ఏ విమర్శ లేకుండా యధావిధిగా అంగీకరించాల్సిందే అన్న అభిప్రాయం గురించి మనం జాగ్రత్తగా ఉండాలి.

10. ధర్మశాస్త్రం యొక్క నైతిక మరియు సామాజిక ఆవశ్యకతలు మనకిప్పుడున్న క్రొత్త నిబంధన నైతిక మరియు సామాజిక ఆవశ్యకతలు ఒకదానికొకటి పోలియున్నాయి.

## ధర్మశాస్త్రముతో మన సంబంధము

పాత నిబంధన విధులను వ్యాఖ్యానించునప్పుడు మనం అడగవలసిన మొదటి ప్రశ్న ఏమంటే, “ఈ విధులు మనకు అన్వయింపబడతాయా?” మోషే ధర్మశాస్త్రముతో మన సంబంధము ఏమిటి? ధర్మశాస్త్రం కొట్టివేయబడిందని క్రొత్త నిబంధన చెప్తుంది. కాబట్టి ఏ పాత నిబంధన విధి ఈనాటి మనకు ప్రత్యక్షంగా సంబంధించియుండలేదు. ఈ విషయమై

Fee మరియు Stuart ఆరు విషయాలను పేర్కొన్నారు:

> 1. *పాత నిబంధన చట్టం ఒక నిబంధన ...*
>
> *2. పాత నిబంధన మన నిబంధన కాదు ...* నిజానికి, అందులోని విధులు ఏవీ మనలను బంధించియుండలేదు. అయితే అవి క్రొత్త నిబంధనలో నూతనపర్చబడితే తప్ప! అది ఏవిధంగానూ ఈనాటి దేవుని ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధించియుండలేదు (చూడండి రోమీయులకు 6:14–15) ...
>
> 3. *పాత నిబంధనలోని రెండు రకాల విధులు క్రొత్త నిబంధనలో నూతన పర్చబడలేదు. ...* ఈనాడు మనకు ఏ విధంగాను అన్వయింపబడని పాత నిబంధన ధర్మశాస్త్ర విధులను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు: (1) ఇశ్రాయేలీయుల పౌర విధులు మరియు (2) ఇశ్రాయేలీయులు *ఆచార విధులు ...*
>
> 4. *పాత ఒడంబడికలోని కొంత భాగం క్రొత్త ఒడంబడికలో నూతనపర్చబడింది ...*
>
> 5. *పాత నిబంధన ధర్మశాస్త్రంలోని ఆజ్ఞలకు ఈనాడు దేవుడు మననుండి లోబడుటను కోరుకోవడంలేదుగాని ఇంకనూ ఇవి అంతయు దేవుని లేఖనాలే ...*
>
> *6. పాత నిబంధన ధర్మశాస్త్రంలో నూతనపర్చబడిన భాగమంతయూ క్రొత్త నిబంధనలో "క్రీస్తు నియమం" అని పిలువబడుతుంది* (చూడండి గలతీయులకు 6:2).[3]

పాత నిబంధనలోని ధర్మశాస్త్రపు నైతిక విధులకు మనం తప్పనిసరిగా లోబడకపోయినా, వాటి విషయంలో దేవుని వైఖరిని మనం గ్రహించగలము. పాత నిబంధనలో విధులు, దేవుని స్వభావం మరియు మానవులపై దేవుని దృష్టి అను విషయాలను ప్రతిబింబించే సూత్రములపై ఆధారపడియుంటాయి. మోషే ద్వారా ఇయ్యబడిన పనులకు మనం ఖచ్చితంగా లోబడి యుండకపోయినా అవి ఉపదేశ సూత్రాలుగానే ఉంటాయి.

## విధులను వ్యాఖ్యానించడం

పాత నిబంధన విధులను మనం ఎలా వ్యాఖ్యానిస్తాము? ఇక్కడ కొన్ని ఉదాహరణలతో కూడిన రెండు విషయాలు ఇయ్యబడ్డాయి.

1. *ఒక న్యాయబద్ధ వాక్యభాగాన్ని వ్యాఖ్యానించేటప్పుడు, మొదటిగా, ఆ విధిని దాని సందర్భంలో అర్థం చేసుకోవాలి.* అది ఇశ్రాయేలీయులకు ఏ అర్థాన్నిచ్చింది? ఇది ఎలా పని చేసింది, లేదా అది ఎలా పనిచేయాలని ఉద్దేశించబడింది?

"దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని" యేసు చెప్పిన తరువాత, "పరిత్యాగ పత్రికనిచ్చి ఆమెను విడనాడుమని మోషే ఎందుకు ఆజ్ఞాపించెనని" పరిసయ్యులు ఆయనను అడిగారు. ఇందుకు యేసు – "మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి ఆలాగు జరుగలేదు" అని అన్నారు (మత్తయి 19:7, 8). ఈ చర్చలో వాడబడిన పాత నిబంధన వాక్య భాగం ద్వితీయోపదేశకాండము 24:1–4లోనిది:

> "ఒకడు స్త్రీని పరిగ్రహించి ఆమెను పెండ్లిచేసికొనిన తరువాత ఆమెయందు మానభంగ సూచన ఏదో ఒకటి అతనికి కనబడినందున ఆమెమీద అతనికి ఇష్టము తప్పినయెడల, అతడు ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమెచేతికిచ్చి తన యింటనుండి ఆమెను పంపివేయవలెను. ఆమె అతని యింటనుండి వెళ్లిన తరువాత ఆమె వేరొక పురుషుని పెండ్లిచేసికొనవచ్చును. ఆ రెండవ పురుషుడు ఆమెను ఒల్లక ఆమెను పరిత్యాగ పత్రము

> వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటనుండి ఆమెను పంపివేసినయెడల నేమి, ఆమెను పెండ్లిచేసికొనిన పిమ్మట ఆ రెండవ పురుషుడు చనిపోయినయెడల నేమి ఆమెను పంపివేసిన ఆమె మొదటి పెనిమిటి ఆమెను పెండ్లిచేసుకొనుటకై ఆమెను మరల పరిగ్రహింపకూడదు. ఏలయనగా ఆమె తన్ను అపవిత్రపరచుకొనెను, అది యెహోవా సన్నిధిని హేయము గనుక నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమునకు పాపము కలుగకుండునట్లు మీరు ఆలాగు చేయకూడదు."

ఈ న్యాయవిధిని ఎలా వ్యాఖ్యానించాలి? దీని సందర్భాన్ని గమనిస్తే, ఇక్కడ అసలు విషయం, ఒక వ్యక్తి తన భార్యను విడాకులు ఇవ్వవచ్చా లేదా అని కాదు, అలాగే ఒక వ్యక్తి విడాకులు ఇచ్చిన భార్యకు విడాకుల పత్రాన్ని ఇవ్వవచ్చా, లేదా అని కూడా కాదు. ఈ రెండూ ఆచారాలు ధర్మశాస్త్రముచేత ఇవ్వబడ్డవి. అయితే ఇక్కడ విషయమేమంటే, ఒక వ్యక్తి తన భార్యకు విడాకులు ఇచ్చిన తరువాత, ఆమె మరొకరిని వివాహం చేసుకున్న తరువాత, అతడు తిరిగి ఆమెను పరిగ్రహింపకూడదు. ఈ వాక్యభాగం యూదులలో కలతను పుట్టించింది. ఎందుకంటే, "ఆమెయందు మానభంగ సూచన ఏదో ఒకటి అతనికి కనబడినందున ఆమెమీద అతనికి ఇష్టము తప్పిన యెడల" అను వాక్యం యొక్క అర్థము వారికి గ్రహింపు కాలేదు. విడాకులు అతనికి ఇవ్వడానికి ఎటువంటి "మాన భంగ సూచన" అవసరమవుతుంది?

ద్వితీయోపదేశకాండము 24:1-4 వాక్యభాగమును వ్యాఖ్యానించునప్పుడు మొదటి శతాబ్దంలోని యూదుల మధ్య చోటుచేసుకున్న చర్చను అనుసరించి కాదుగాని, "క్రీస్తుకు వెయ్యి సంవత్సరముల ముందు దేవుడు యూదులకు చెప్పిన మాటల వెలుగులో వ్యాఖ్యానించాలి" ఇందుకు, ఈ విధిని, దాని సాంస్కృతిక, చారిత్రిక సందర్భంలో అర్థం చేసుకోవాలి. తరువాత ఇది ప్రస్తుత పరిస్థితికి ఎలా అన్వయించబడుతుందో చూడాలి.

నిర్దిష్ట విధులను అర్థం చేసుకోవడానికి మన అనుభవాలు ఉపకరిస్తాయని మనం భావించకూడదు. ఉదాహరణకు, పాత నిబంధనలో బానిసత్వం గురించి చేసిన విధులు. వాటిని చదువుతున్నప్పుడు, మనం అంతర్యుద్ధమునకు ముందు అమెరికాలోనున్న బానిసత్వమును గురించి ఆలోచిస్తాము. అయితే, పాత నిబంధనలో చెప్పబడిన బానిసత్వం ఈ బానిసత్వమునకు భిన్నమైనది.

2. *ఒక న్యాయవిధిని దానికి ఉన్న సందర్భంలో అర్థం చేసుకున్న తరువాత, ఈ నాటి ప్రజలకు అది ఏవిధంగా వర్తిస్తుందో మనం చూడాలి.* నిర్గమకాండము 22:2, 3 యిలా చెప్తుంది,

> "దొంగ కన్నము వేయుచుండగా వాడు దొరికి చచ్చునట్లు కొట్టబడినయెడల అందువలన రక్తాపరాధనుండదు. సూర్యుడు ఉదయించిన తరువాత వాని కొట్టినయెడల వానికి రక్తాపరాధముండును."

ఈ విధి ఏమని చెప్తుంది? ఈ వాక్యం ప్రకారం ఒక ఇశ్రాయేలు కుటుంబం మట్టితో నిర్మింపబడిన ఒక ఇంటిలో నివసిస్తుంది. ఒక దొంగ ఆ ఇంటిలో ప్రవేశించడానికి గోడకు కన్నము వేశాడు లేదా ఇంటిపై కప్పును ఊడదీశాడు. ఆ రాత్రివేళ అతడు ఇంటి యజమాని చేత పట్టబడి, మరణమగునట్లు కొట్టబడితే,[4] ఆ అపరాధము అతని మీదికి రాదు. అదే సంఘటన పగటివేళ జరిగితే అందుకు యజమాని అపరాధియవుతాడు. ఎందుకు ఈ తేడా?

రాత్రివేళ దొంగ ఏం చేస్తున్నాడో యజమానికి కనబడదు. అతడు చంపేందుకు వచ్చాడని కూడా భావించవచ్చు. అప్పుడు రాత్రివేళ దొంగను కొట్టడం అనేది ఆత్మ రక్షణకు చేసిన పని. కానీ, పగటివేళ దొంగని యజమాని స్పష్టగా చూడగలడు. కాబట్టి దొంగ ఉద్దేశాన్ని అతడు గ్రహించగలడు. అలాంటప్పుడు దొంగ ఉద్దేశం కేవలం ఆస్తి మాత్రమే కానీ ఇంటివారి ప్రాణాలు తీయుటకు కానప్పుడు దొంగ ప్రాణం తీసే హక్కు వారికి ఉండదు.

ఈ విధిని ఈనాటి పరిస్థితులకు ఎలా అన్వయిస్తాము? ఈ విధి వెనుకనున్న సూత్రములు ఈనాటికీ సత్యముగానే ఉన్నాయి. అవి దేవుని భావాన్ని ప్రతిబింబింపచేస్తున్నాయి. దేవుడు మారనివాడు. నిర్గమకాండము 23:2, 3లోని విధికి మనం కట్టుబడియుండలేదు గాని, ఇది మనకు కొన్ని సత్యములను బోధిస్తుంది. (1) ఒకరు తన ఆస్తిని కాపాడుకోవడాన్ని దేవుడు సమర్థిస్తాడు అలాగే దాన్ని సంరక్షించుకునేందుకు ఆయన విధిని కూడా ఇచ్చాడు. (2) తమ్మును తాము కాపాడుకొను హక్కును కూడా దేవుడు మనకు ఇచ్చాడు. (3) మానవుల జీవితాన్ని దేవుడు కాపాడుతాడు. ప్రాణం తీసినందుకు శిక్షను పాత నిబంధన ధర్మశాస్త్రం విధిస్తుంది. (4) *అన్నిటికంటే ప్రధానంగా, ఆస్తికంటే మానవుని జీవితమే దేవుని దృష్టిలో విలువగలదని ఈ విధి చెప్తుంది.* ప్రత్యేకించి, ఒకరి ఆస్తికంటే ఒకరి ప్రాణమునకు విలువ ఇవ్వాలని మనం నేర్చుకుంటున్నాము.

## ధర్మశాస్త్రమును వ్యాఖ్యానించునప్పుడు "చేయదగినవి" మరియు "చేయకూడనివి" క్లుప్తంగా

చివరిగా, ధర్మశాస్త్రంలోని విధులను వ్యాఖ్యానించునప్పుడు "ఏంచేయాలి," "ఏం చేయకూడదు" అన్న విషయాలను Fee మరియు Stuart తెలియజేస్తున్నారు:

1. పాత నిబంధన అనేది మన నిమిత్తం దేవుడు ప్రేరేపణ ద్వారా ఇచ్చిన వాక్యం అని గుర్తించండి.
   పాత నిబంధన ధర్మశాస్త్రం అనేది దేవుడు మనకు ప్రత్యక్షంగా ఇచ్చిన విధిగా చూడకూడదు.
2. పాత నిబంధన ధర్మశాస్త్రం అనేది పాత నిబంధనకు, ఇశ్రాయేలు చరిత్రకు మూలం అని గుర్తించండి.
   పాత నిబంధన ధర్మశాస్త్రం క్రొత్త నిబంధనలోని క్రైస్తవులను బంధించునని చూడవద్దు, క్రొత్త నిబంధనలో నూతనపరచబడిన విధులు తప్ప.
3. పాత నిబంధన ధర్మశాస్త్రము దేవుని నీతి, న్యాయములు, ప్రేమ మరియు ఉన్నత ప్రమాణాలను వెల్లడిచేసేదిగా చూడండి.
   ఆయన ఉన్నత ప్రమాణాలకు తగినట్లుగా దేవుని కృప కూడ ఇయ్యబడిందన్న విషయాన్ని మర్చిపోకండి.
4. పాత నిబంధన ధర్మశాస్త్రం ఒక దృష్టాంతముగా రూపొందించబడింది – మంచి నడవడికి ఉదాహరణలు ఇయ్యబడ్డాయి.
   పాత నిబంధన ధర్మశాస్త్రమే పరిపూర్ణమని భావించకండి. అది సాంకేతికంగా విస్తృతమైనది కాదు.
5. ధర్మశాస్త్ర సారాంశం (పది ఆజ్ఞలు[5] మరియు రెండు ప్రధాన ఆజ్ఞలు) ప్రవక్తల గ్రంథాలు పునరుచ్చరించాయి మరియు క్రొత్త నిబంధనలో నవీకరించబడ్డాయని గుర్తించండి.
   ఆ ధర్మశాస్త్రం ప్రవక్తల గ్రంథాలలో మరియు క్రొత్త నిబంధనలో పదే పదే చెప్పాయని

చూడకండి.

6. ధర్మశాస్త్రం ఇశ్రాయేలునకు ఒక బహుమతిగా ఇయ్యబడింది. దానికి విధేయులైతే అది మరింత ఆశీర్వాదాన్ని కలిగిస్తుంది.
ధర్మశాస్త్రాన్ని నిరంకుశ నిబంధనాలు, ఉపద్రవ నియమావళిలోనుండి ప్రజల స్వేచ్ఛకు ఆటంకం కలిగించేదిగా చూడకండి.[6]

## పంచకాండాలలోని వివరణాత్మక విషయాలను వ్యాఖ్యానించడము

తోరాలోని వృత్తాంతములను[7] వ్యాఖ్యానించునప్పుడు అబ్రహాము, ఇస్సాకు, యాకోబులైన మన పితరులు మరియు ఇతర దేవుని ప్రజల నాయకులు చేసిన ప్రతి పనిని దేవుడు ఆమోదించాడని, వాటిని ఈనాడు క్రైస్తవులు మాదిరిగా అనుసరించాలని మనం భావించకూడదు. ఈ పాత నిబంధన వ్యక్తులు కూడా మానవమాత్రులే! నేటి ప్రజలవలె వీరు పాపము చేశారు.

అలాగే ఒక బైబిలు గ్రంథకర్త ఒక పనిని ఖండించలేదంటే, అది అనుసరించదగ్గది అని మనం భావించకూడదు. బైబిలు గ్రంథకర్తలు పాత నిబంధనలో ఒక వృత్తాంతమును వ్రాస్తున్నప్పుడు విశ్వాసం మరియు దైవిక జీవితం గురించి అందులోనుండి ప్రసంగాలను చేయడం వారి ఉద్దేశంకాదు. వారు విమోచన వృత్తాంతమును మాత్రమే వ్రాశారు. వృత్తాంతంలోని ఒక వ్యక్తి తప్పు చేసినప్పుడు, గ్రంథకర్త మిగతా కథవలెనే దీన్నికూడా పేర్కొన్నారు, గాని, దాన్ని కొట్టివేయలేదు లేదా ఖండించలేదు.

ఒక నిర్దిష్ట పని మంచిదా కాదా అన్నది – మరియు అది మంచి ఉదాహరణగా ఉంటుందా లేదా అన్నది – అందులోని ఇతర అంశాలమీద ఆధారపడిపోతుంది. అది గ్రంథకర్త చేత మంచి ఉదాహరణగా ఉందని చెప్పబడిందా లేదా అని, అలాగే లేఖనాలలో మరోచోట అవసరమగు లక్షణాన్ని ఇది చూపిస్తుందా లేదా అని మరియు లేఖనాలలోని దేవుని విధిని ఇది అతిక్రమించిందా లేదా అన్న విషయాలను మనం చూడాలి.

---

సూచనలు

[1]Albert Alt, "The Origins of Israelite Law," *Essays on Old Testament History and Religion,* trans. R. A. Wilson (Oxford: Basil Blackwell, 1966), 88-89, 103-5. [2]"ధర్మశాస్త్రం ఒక దృష్టాంతము, ఇది ప్రమాణముగా నుండుటకు ఒక మాదిరిగా ఇయ్యబడిందేగాని ప్రతి సందర్భాన్ని పేర్కొనేదికాదు" (Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* [Grand Rapids, Mich.: Zondervan, 2003], 171). [3]Ibid., 165-69. [4]వాక్యాన్ని చదువుతుంటే, ఇంటి యజమాని ఉద్దేశపూర్వకంగా దొంగను చంపినట్లుండదు. అతడు కొట్టగా దొంగ మరణించాడు. [5]దొంగను చంపడం అతడి ఉద్దేశంకాదు, ఇందుకు సబ్బాతు ఆజ్ఞ మినహాయింపు. [6]Fee and Stuart, 180. [7]తరువాత పాఠములలో వృత్తాంతములను గురించి మరింత విశదముగా చర్చించుదాము.

---

## పంచకాండాల గ్రంథాల విషయ సూచిక

### – ఆదికాండము –

I. లోకం యొక్క ప్రారంభం (1:1–2:3).
II. మానవుని ఆరంభం (2:4–25).
III. పాపము యొక్క ఆరంభం (3:1–13).

IV. మానవుని విమోచించుటకు దేవుని ప్రణాళిక ఆరంభం (3:14–5:32).
V. పునరారంభం (6–11).
VI. అబ్రాహాము నిబంధనా ఆరంభము (12–50).[1]

## – నిర్గమకాండము –

I. విడుదల (1–18).
II. నిబంధన (19–40).
  A. ఇశ్రాయేలు మరియు దేవునికి మధ్య నిబంధన ఏర్పడడం (19:1–24:18).
  B. ఇశ్రాయేలు దేవున్ని ఆరాధించే ప్రత్యక్ష గుడారం (25:1–40:38).[2]

## – లేవీయకాండము –

I. పరిశుద్ధ అర్పణ (1–7).
II. పరిశుద్ధ నాయకులు, భాగం 1 (8–10).
III. పరిశుద్ధ జనాంగం, భాగం 1 (11–15).
IV. పరిశుద్ధ దినములు, భాగం 1: ప్రాయశ్చిత ఆచారము (16; 17).
V. పరిశుద్ధ జనాంగం, భాగం 2 (18–20).
VI. పరిశుద్ధ నాయకులు, భాగం 2: యాజకులు ప్రత్యేకించిన పరిశుద్ధ జనాంగం (21; 22).
VII. పరిశుద్ధ దినములు, భాగం 2 (23–25).
VIII. పరిశుద్ధ జనాంగము, భాగం 3, మరియు ముగింపు (26; 27).[3]

## – సంఖ్యాకాండము –

I. సీనాయిని విడిచిపెట్టుటకు సిద్ధపడడం.
II. నలభై దినాల ప్రయాణం నలభై సంవత్సరాలు పట్టడం.
III. కనానులో ప్రవేశించుటకు సిద్ధమవడం.[4]

## – ద్వితీయోపదేశకాండము –

I. పరిచయం: చారిత్రాత్మక అవలోకనం (1–4).
II. ధర్మశాస్త్రం పునరుచ్చరింపబడి, అన్వయించబడడం (5–26).
III. "దేవునికి విధేయులై ఆశీర్వదింపబడండి. లేదా ఆయనకు అవిధేయులై శపింపబడండి, నిర్ణయం మీదే" (27–30).
IV. ముగింపు: మోషే యొక్క చివర దినాలు మరియు మాటలు (31–34).[5]

---

సూచనలు

[1]సంగ్రహము, David Roper, "A Survey of the Old Testament," *Truth for Today* (June 1993): 4-5. [2]సంగ్రహము, Coy Roper, *Exodus,* Truth for Today Commentary series (Searcy, Ark.: Resource Publications, 2008), 11-17. [3]సంగ్రహము, David Roper, 8. [4]Ibid., 10. [5]Ibid., 12.